# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
12-10-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 202

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






## ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్!

సిపిఐ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ ఘనవిజయం

అధికార పార్టీ మద్దతు తెలిపిన టిడబ్ల్యూయూ కూటమి ఓటమి

హస్తం అగ్రనాయకత్వం బరిలో దిగినా దక్కని ఫలితం

తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. దాదాపు 10 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బ్యాలెట్ పద్ధతిలో గుర్తింపు ఎన్నికలు జరిగాయి. సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ నేతృత్వంలోని ఎంప్లాయిస్ యూనియన్ కూటమి 40 కి పైగా డిపోలను కైవసం చేసుకుంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన టీ డబ్ల్యూ యు కూటమి కేవలం 20 డిపోలకే పరిమితం అయింది.. ప్రభుత్వం చేతిలో అధికార యంత్రాంగం ఉన్నప్పటికీ.. కార్మికులు తమ హక్కుల పోరాటంలో సంప్రదాయ ఎర్రజెండా వెంట నిలబడ్డారు.

మిగతా 2లో

# హైడ్రాకు కొత్త చిక్కు!

వ్యవస్థ పేరు చెప్పి భారీగా వసూళ్లు

పెద్ద ఎత్తున అందుతున్న ఫిర్యాదులు

స్పందించిన ఉన్నతాధికారులు




హైడ్రాకు ఇప్పుడు కొత్త తలనొప్పి వచ్చి పడింది. హైదరాబాదులో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్న వ్యవస్థ పేరు చెప్పి కొంతమంది వసూళ్ల పర్వానికి తెర లేపారు. హైడ్రా పేరు చెప్పి భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముఠాలు హైదరాబాదులో పెరిగిపోయాయి.

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు, బాధితుల నుంచి నేరుగా అందుతున్న ఫిర్యాదులతో హైడ్రా ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేయాల్సి వస్తోంది. తమ సంస్థ పేరు చెప్పి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని.. నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు అధికారులు.

**ఆ భయాన్ని క్యాష్ చేసుకుని..**

హైడ్రా అంటేనే హైదరాబాదులో ఒక రకమైన భయం ఉంది అక్రమార్కుల్లో. దానిని క్యాష్ చేసుకునేందుకు కొందరు రంగంలోకి దిగారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు దిగుతున్నారు. హైడ్రా చర్యలు లేకుండా తాము అడ్డుకుంటామని.. ఎటువంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇస్తున్నారు.

- మిగతా 3వ పేజీలో

## అంతటా 'స్థానిక' సందడి!



ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల నోటిఫికేషన్

గ్రామాలు, పట్టణాల్లో రచ్చ ప్రారంభం ..ఆశల పల్లకిలో ఆశావహులు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఏ క్షణంలోనైనా ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఒకవైపు దసరా సందడి నెలకొనగా.. మరోవైపు ఎన్నికల ఫీవర్ కనిపిస్తోంది. పల్లెలతో పాటు పట్టణాల్లో ఏ వార్డు ఎవరికి దక్కుతుంది అనే చర్చలే ఇప్పుడు ప్రధానోజెండాగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల గెజిట్ చేరింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మరింత వేగవంతం చేసింది. ఈనెల 13న అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించనుంది. అక్టోబర్ 14 లేదా 15న అధికారిక

మిగతా 2లో

## జగన్‌కు ఈడి ఉచ్చు!

రోజువారి విచారణకు హాజరు కావాల్సిందే

తెరపైకి పాత కేసులు

పట్టు బిగిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఇప్పుడు మళ్లీ ఉచ్చు బిగిస్తోంది. తెలంగాణ హైకోర్టులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన తాజా రిట్ పిటిషన్.. ఆయన రాజకీయ భవిష్యత్తును అత్యంత క్లిష్టమైన మలుపు తిప్పే లా ఉంది. సీబీఐ నమోదు చేసిన కేసులు విచారణ

మిగతా 2లో





## అమెరికాలో సిపిఎం నేత కుమారుడు మృతి!

పది రోజుల తర్వాత వెలుగులోకి

మాజీ ఎమ్మెల్యే గఫూర్ కుటుంబంలో తీవ్ర విషాదం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీకి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు ఎంఏ గఫూర్ కుమారుడు కిరణ్ అమెరికాలో అకస్మాత్తుగా మృతి చెందారు.

2లో



## చింతచెట్టు కింద పవన్ కల్యాణ్..

రూ.2,052 కోట్లతో డిప్యూటీ సీఎం భారీ ప్లాన్.. గిరిజన గ్రామాలకు మహర్దశ!

గిరిజనులకు డిప్యూటీ సీఎం వరాల జల్లు

గిరిజనుల మధ్య కూర్చుని సమస్యలు తెలుసుకున్న పవన్ కల్యాణ్

రోడ్ల నిర్మాణానికి రూ.2,052 కోట్లతో భారీ ప్రణాళిక

పాఠశాల, ఆరోగ్య కేంద్రం, ఆలయానికి ప్రత్యేక నిధులు

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి: పవన్ కల్యాణ్

3లో

## తెలంగాణకు వచ్చి పరిస్థితులు చూడండి..

రాహుల్‌కు కిషన్ రెడ్డి సవాల్!

1975 నాటి ఎమర్జెన్సీని గుర్తు చేసిన కేంద్ర మంత్రి

తెలంగాణలో బీజేపీకి ఆంక్షలు ఎదురవుతున్నాయని వ్యాఖ్య

దేశంలో భద్రత కోసమే ముందస్తు చర్యలని వెల్లడి

ప్రధాని జన్మదినం సందర్భంగా నెల రోజుల సేవా కార్యక్రమాలు



2లో



## గోవాలో బీజేపీకి మరో ఛాన్స్ ఇవ్వొద్దు..

గోవాలో డ్రగ్స్ సమస్యపై సీఎం రేవంత్ తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్‌కు కూడా అక్కడి నుంచే మాదకద్రవ్యాలు వస్తున్నాయని వ్యాఖ్య

2027 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా

బీజేపీ పాలనపై రావణుడి పోలికతో విమర్శలు

మిగతా 2లో

## సిద్దిపేటకు అన్యాయం.. పనులన్నీ కొడంగల్‌కేనా?

3లో

రేవంత్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

సిద్దిపేట అభివృద్ధి పనులను కొడంగల్‌కు తరలించారని ఆరోపణ

సాగునీరు, విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్‌ను నిలదీత

సీఎం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డిమాండ్

2లో

## 'సర్' ప్రక్రియపై కేటీఆర్ ఫైర్..

కేంద్రం, ఎన్నికల సంఘంపై విమర్శలు

మైనారిటీల ఓట్లపై కేటీఆర్ ఆందోళన.. 'సర్' ప్రక్రియపై సంచలన వ్యాఖ్యలు

ఓటర్ల జాబితా సవరణపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం

మైనారిటీల ఓటు హక్కుకు ముప్పు పొంచి ఉందని ఆరోపణ

కేంద్రం, ఎన్నికల సంఘంపై విమర్శలు



# అంతటా 'స్థానిక' సందడి!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబర్ 30 నాటికి మూడు దశల్లో పంచాయితీ, మండల, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని ముగించాలని ఎన్నికల సంఘం పక్కా కార్యాచరణ సిద్ధం చేసింది. రాష్ట్రంలో అసలైన దసరా కంటే ముందుగానే ఎన్నికల దసరా మొదలుకానుంది.

**రిజర్వేషన్ల అంశం కొలిక్కి..**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అత్యున్నత న్యాయస్థానం తీర్పు వచ్చిన తర్వాత మరింత వేగవంతం అయ్యింది. ప్రభుత్వం కేటాయించిన అధికారిక రిజర్వేషన్ల తుది జాబితా పై ఏ క్షణమైనా ప్రకటన రానుండడంతో ఆశావహుల్లో గుబులు మొదలైంది. ఏ స్థానం జనరల్ అవుతుంది? ఎక్కడ మహిళా కోటా పడుతుంది? బీసీలకు కేటాయించిన సీట్లలో ఎవరికి టికెట్ దక్కుతుంది? అనే అంశాలపై గ్రామీణ, పట్టణ



ప్రాంతాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పార్టీలతో సంబంధం లేకుండా టిక్కెట్లను ఆశిస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులు అధిష్టానాల చుట్టూ, స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్చార్జిల ఇళ్ల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. పండుగ పూట ఇళ్లల్లో ఉండాల్సిన నేతలంతా రిజర్వేషన్ల రోస్టర్ చూసుకుంటూ సామాజిక సమీకరణలను లెక్క కడుతున్నారు.

**ఎత్తుకు పైఎత్తులు..**

మరోవైపు ఈ ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని కూటమి గట్టి ప్రయత్నాల్లో ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి.. అదే పట్టును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పరాభవానికి గురైన వైసిపి ఈ ఎన్నికలతో ఉనికి చాటుకోవాలని చూస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలకు తావు లేదని జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిలను హెచ్చరించారు. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే ఆ నియోజకవర్గ ఇన్చార్జ్ కు టికెట్ ఇవ్వనని తేల్చి చెప్పారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అనేది అనివార్యంగా మారనుంది. గ్రామాలతో పాటు పట్టణాల్లో రాజకీయ యుద్ధ వాతావరణం కనిపిస్తోంది.

## 'సర్' ప్రక్రియపై కేటీఆర్ ఫైర్..



**సిద్దిపేట, అక్టోబర్ 11:** ఓటు హక్కు చుట్టూ రాజకీయంగా కొత్త వివాదం మొదలైంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రస్తావిస్తూ మైనారిటీల ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన మైనారిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై విమర్శలు చేశారు.

**ఓట్ల తొలగింపుపై అభ్యంతరం**

'సర్' ప్రక్రియ పేరుతో ఇప్పటివరకు 13 కోట్ల మంది మైనారిటీల ఓట్లను తొలగించారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ చర్య మైనారిటీల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. అయితే, ఆయన చేసిన ఈ సంఖ్యాపరమైన ఆరోపణకు సంబంధించిన స్వతంత్ర ధ్రువీకరణ వివరాలు అందుబాటులో లేవు.

**ఢిల్లీలో నిరసనలపై వ్యాఖ్యలు**

ఈ అంశంపై దేశ రాజధానిలో యువత ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేటీఆర్ విమర్శించారు. నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేయ దంతో పాటు పెట్రోల్ బంకులు, రహదారులను మూసివేశారని ఆయన ఆరోపించారు.

**తెలంగాణలోనూ అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు తెలంగాణలోనూ పునరావృతమయ్యే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి, తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్!

(మొదటి పేజీ తరువాయి)

**స్వయంగా టిపిసిసి చీఫ్ రంగంలోకి..**

వాస్తవానికి ఈ గుర్తింపు ఎన్నికలు ప్రారంభమైనప్పటినుంచి రంగంలోకి దిగారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కూడా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. అయినా సరే కాంగ్రెస్ బలపరిచిన కార్మిక సంఘం ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ పరువు నిలబెట్టింది కేవలం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాలు మాత్రమే. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం రీజియన్లు అధికార పార్టీ అభ్యర్థులు సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించారు. సీఎం రేవంత్ సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు లోను కొంతమేర కాంగ్రెస్ వర్గం ప్రభావం చూపగలిగింది. అయితే మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది.

**గ్రేటర్ లో ఘోరం..**



గ్రేటర్ హైదరాబాద్ లోని 26 డిపోలకు గాను.. 23 చోట్ల ఈయు కూటమి ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యూనియన్ కనుమరుగు అయ్యింది. ఉత్తర తెలంగాణ, నల్గొండ, నిజామాబాద్ మెదక్ జిల్లాల్లో కూడా అదే పరిస్థితి. మరోవైపు ఈ గుర్తింపు ఎన్నికలు గులాబీ పార్టీకి సైతం షాక్ ఇచ్చాయి. ఆ పార్టీ మద్దతు తెలిపిన తెలంగాణ మజ్దూర్ యూనియన్ కేవలం 7 డిపోలకే పరిమితం అయింది. మూడో స్థానానికి పడిపోయింది. ఉద్యమ సమయంలో కార్మికులందరూ గులాబీ పార్టీ నీడకు వచ్చారు. కానీ ఇప్పుడు వారంతా ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వివిధ సంఘాల్లో చేరిపోయారు.

## అమెరికాలో సిపిఎం నేత కుమారుడు మృతి!



కర్నూలు మాజీ ఎమ్మెల్యే గా ఉన్న ఎంఏ గఫూర్, ఐద్వా నేత నిర్మలమ్మ దంపతుల కుమారుడు కిరణ్. కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న ఆయన వయసు 41 సంవత్సరాలు. ఆయన మరణించి దాదాపు పది రోజులు గడుస్తోంది. కానీ ఈ విషయం ఎవరికీ తెలియకపోవడం ఎన్నారై వర్గాలను, కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రముఖ పేపాల్ సంస్థలో సీనియర్ డేటా సైంటిస్ట్ గా పని చేస్తున్నారు కిరణ్. గఫూర్ దంపతులకు ఏకైక కుమారుడు కావడంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు ఆ దంపతులు.

**విద్యాధికుడు..**

కిరణ్ విద్యాధికుడు. చెన్నైలోని ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేశాడు. ఆపై న్యూయార్క్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించాడు. ప్రస్తుతం ఒంటరిగానే నివసిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన గుండెపోటు రావడంతో నిద్రలోనే తుది శ్వాస విడిచినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. ఆయనను ఆసుపత్రికి తరలించినప్పటికీ చనిపోయారు. గుర్తు తెలియని మృతదేహం గానే ఆసుపత్రి రికార్డుల్లో నమోదు చేశారు. అయితే పది రోజుల తర్వాత ఆయన మరణ విషయం తెలియడానికి ఒంటరి జీవనమే కారణం. కొద్ది రోజులుగా ఆయన ఆఫీసుకు కూడా హాజరు కావడం లేదు. ఎవరి ఫోన్ కు స్పందించడం లేదు. దీంతో స్నేహితులు, సహ ఉద్యోగులు ఆయన ఇంటికి వెళ్లేసరికి అసలు విషయం తెలిసింది.

**గతంలో ఎమ్మెల్యేగా..**

ఎంఏ గఫూర్ సిపిఎం లో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. గతంలో కర్నూలు ఎమ్మెల్యేగా కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహాన్ని ఫోన్లో వీడియోలో చూపించగా కుటుంబ సభ్యులు గుర్తుపట్టారు. ఏకైక కుమారుడు ఆకస్మిక మరణంతో గఫూర్ కుటుంబం తీవ్రపుత్ర శోకంలో మునిగిపోయింది. తానా తో పాటు ఇతర ఎన్నారై సంఘాల ప్రతినిధుల సహకారంతో కిరణ్ భౌతిక కాయాన్ని త్వరలో కర్నూలుకు రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా కిరణ్ ఆకస్మిక మృతి పై వామపక్షాల నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గఫూర్ కుటుంబానికి సంతాపం తెలిపారు.



## తెలంగాణకు వచ్చి పరిస్థితులు చూడండి..

హైదరాబాద్, అక్టోబర్ 11: ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యానికి ఎదురైన సవాళ్లు, ప్రస్తుతం దేశంలో అమలవుతున్న భద్రతా చర్యలు ఒకటేనా? ఈ అంశంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీగా బీజేపీ ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు.

**1975 నాటి పరిస్థితులు గుర్తున్నాయా?**

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ చర్యలను గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో పోల్చడంపై కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిందని, పత్రికలపై ఆంక్షలు విధించిందని, పౌరుల హక్కులను పరిమితం చేసిందని గుర్తుచేశారు. అలాంటి పరిస్థితులను ప్రస్తుత పరిణామాలతో పోల్చడం సరికాదన్నది ఆయన వాదన. దేశంలో అశాంతిని సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి పరిణామాలను అడ్డుకునేందుకే కేంద్రం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని వివరించారు. ప్రతిపక్షాలు అనవసర వివాదాలను సృష్టిస్తూ వ్యవస్థను బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

**తెలంగాణలో బీజేపీకి ఆంక్షలు ఎదురవుతున్నాయా?**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల కార్యకలాపాలపై ఆంక్షలు విధిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి కూడా హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలకు ఎదురవుతున్న ఇబ్బందులను రాహుల్ గాంధీ స్వయంగా పరిశీలించాలని సూచించారు. ప్రజాస్వామ్యం గురించి కాంగ్రెస్ పార్టీ ఇతరులకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎమర్జెన్సీ విధించిన పార్టీగా కాంగ్రెస్ తన చరిత్రను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

**సేవా కార్యక్రమాలపై బీజేపీ దృష్టి**

మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజులపాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ విమర్శలతో పాటు ప్రజాసేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన వివరించారు.

## గోవాలో బీజేపీకి మరో ఛాన్స్ ఇవ్వొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, అక్టోబర్ 11: యువత భవిష్యత్తు, భూముల పరిరక్షణ, మాదకద్రవ్యాల సమస్య.. గోవా రాజకీయాల్లో ఇప్పుడు ఇవే ప్రధాన అంశాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీపై విమర్శలు గుప్పించారు. గోవాలో మరోసారి ఆ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర భూములకు ముప్పు ఏర్పడుతుందని ఆరోపించారు. అక్కడి పాలనలో డ్రగ్స్ సమస్య తీవ్రంగా మారిందని వ్యాఖ్యానిస్తూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

**డ్రగ్స్ సమస్యపై ప్రశ్నలు**

గోవాలో యువతకు తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల చాలామంది మాదకద్రవ్యాల బారిన పడుతున్నారని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యాన్ని కేంద్రంలోని బీజేపీ నేతలు ప్రకటిస్తున్నప్పుడు, గోవాలో ఈ సమస్యను ఎందుకు నియంత్రించలేకపోతున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు చేరుతున్న డ్రగ్స్‌కు గోవా కూడా మూలంగా ఉందని ఆయన ఆరోపించారు. యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడాలంటే ఉపాధి అవకాశాలను పెంచడంతోపాటు వాటి సరఫరాను అడ్డుకోవాలని సూచించారు.

**భూములు, ఓట్ల అంశాలపై విమర్శలు**

గోవాలో సహజ వనరులు, భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ అధికారంలో కొనసాగితే స్థానిక ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని ఆరోపించారు. అలాగే, బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. గోవాలో ఓటర్ల పేర్ల తొలగింపుపై కూడా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలోనూ, ఆ తర్వాత కూడా తప్పులు జరిగాయని వ్యాఖ్యానించారు.

**2027 ఎన్నికలపై కాంగ్రెస్ ఆశలు**

2027లో గోవాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నిరుద్యోగం, డ్రగ్స్ సమస్యలకు పరిష్కారం చూపాలంటే రాష్ట్రంలో పాలనా మార్పు అవసరమని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం, ప్రజల ఆస్తులను పరిరక్షించడం తమ పార్టీ ప్రాధాన్యాలని పేర్కొన్నారు. బీజేపీని రావణుడితో పోల్చిన రేవంత్ రెడ్డి.. ఆ పార్టీని ఓడించేందుకు రాముడి వంటి కాంగ్రెస్ అవసరమని వ్యాఖ్యానించారు. గోవా ప్రజలు ప్రస్తుత పాలనను పరిశీలించి, వచ్చే ఎన్నికల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## జగన్‌కు ఈడీ ఉచ్చు!

ఎప్పటికీ వస్తాయో తెలియదు కానీ.. ఈడి పి ఎం ఎల్ ఏ కేసుల విచారణ గనుక రోజువారి ప్రాతిపదికన ప్రారంభం అయితే మాత్రం జగన్మోహన్ రెడ్డికి చుక్కలు కనిపించడం ఖాయం. సిబిఐ సాధారణ క్రిమినల్ చట్టాల కింద పనిచేస్తే.. ఈడి అత్యంత కఠినమైన మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నేరుగా ఆర్థిక నేరాలను డీల్ చేస్తుంది.

**ఈడి చాలా సీరియస్..:** సిబిఐ కేసులతో పోలిస్తే.. ఈడీ కేసులు చాలా సీరియస్. ఇక్కడ చట్టపరమైన బాధ్యత పూర్తిగా భిన్నంగా ఉంటుంది. సాధారణ న్యాయ సూత్రాల ప్రకారం నేరం జరిగినట్టు దర్యాప్తు సంస్థ నిరూపించాల్సి ఉండగా.. పి ఎం ఎల్ ఏ సెక్షన్ 24 ప్రకారం నేను తప్పు చేయలేదు.. నా కంపెనీలో వచ్చిన డబ్బులు అక్రమమైనవి కావు అని స్వయంగా నిందితుడే కోర్టుకు నిరూపించుకోవాలి. అరబిందో, హెటరో, భారతి సిమెంట్స్, జగతి పబ్లికేషన్స్ లో వాస్తవ విలువ కంటే అధిక ప్రీమియంతో జరిగిన షేర్ల కొనుగోళ్లు, బ్యాంకు లావాదేవీలు, మనీ ట్రయల్ ఆధారాలు ఈడి వద్ద పూర్తిగా పక్కాగా ఉన్నాయి. సిబిఐ కేసుల్లో సాక్షుల వాంగ్మూలాలు, వారి విశ్వసనీయత పై ఆధారపడాల్సి వస్తే.. ఈడీ కేసుల్లో డాక్యుమెంటరీ సాక్షాలు, డిజిటల్ లెడ్జర్లు, బ్యాంకు రికార్డులే ప్రధానం. అందువల్ల ఈడీ కేసుల్లో తప్పించుకోవడం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సంక్లిష్టమైన వ్యవహారం.

**12 సంవత్సరాలుగా బెయిల్ పై..:** అక్రమాస్తుల కేసుల్లో గత 12 సంవత్సరాలుగా బెయిల్ పై ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. ఈ విషయంలో ఆయన లీగల్ టీం చక్కగానే పనిచేసింది. అయితే ఇప్పుడు ఈడీ వేసిన ఈ స్పీడ్ బ్రేకర్ నుంచి బయటపడేందుకు ఆ టీం ఎలా వ్యవహరిస్తుందో ఇప్పుడు చూడాలి. మరోవైపు తప్పకుండా జగన్ లీగల్ టీం గట్టిగానే ఆలోచన చేస్తుంది. ప్రిడికేట్ అఫెన్స్ వాదన తప్పకుండా జరుగుతుంది. సిబిఐ మోపిన మూల నేరం తేలకుండా.. ఇది నమోదు చేసిన మనీ లాండరింగ్ కేసులపై విచారణ జరపడం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టులో తీర్పులను ఉటంకిస్తూ.. హైకోర్టులో అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. సిబిఐ కోర్టులో అసలు అవినీతి జరిగిందా లేదా అన్నది తేలే వరకు ఈ డి విచారణను నిలిపివేయాలని కోరడం లేదా రెండు ఒకేసారి జరగాలని కోరుతూ కౌంటర్ పిటిషన్లు వేయడం జగన్ లీగల్ టీం ముందు ఉన్న ఎత్తుగడ.

**ఇన్నేళ్లు అడ్డుకుంటూ..:** జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి ఏళ్ల తరబడి విచారణను అడ్డుకుంటూ వస్తున్నారు. డిశ్చార్జ్ పిటిషన్లను కొనసాగిస్తూ వస్తున్నారు. ఇప్పుడు కూడా ఆ సాగదీతకు జగన్ టీం ప్రయత్నించే అవకాశం ఉంది. ఈడీ దాఖలు చేసిన తొమ్మిది ప్రాసిక్యూషన్ ఫిర్యాదులతో నిందితులుగా ఉన్న కార్పొరేట్ కంపెనీలు, బ్యూరోక్రాట్లు, ఇతర సహ నిందితులు వేసిన డిశ్చార్జ్ పిటిషన్లు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. వీటిపై కింది కోర్టు తుది నిర్ణయం తీసుకోకుండా రోజువారి విచారణ ఎలా ప్రారంభిస్తారు అనే ప్రశ్నించే అవకాశం ఉంది. ఒకవేళ ప్రత్యేక సిబిఐ కోర్టు ఈ డిస్చార్జ్ పిటిషన్లను కొట్టివేస్తే.. వెంటనే హైకోర్టును, ఆ తరువాత సుప్రీంకోర్టును ఆశ్రయించి స్టేట్ తెచ్చుకోవడం ద్వారా విచారణను మరో ఐదు ఆరు నెలల పాటు వాయిదా వేయించే వ్యూహాన్ని రచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోసం జగన్ సహజంగానే ప్రయత్నిస్తారు. తాను ఒక ప్రధాన రాజకీయ పార్టీ అధినేతను అని.. ప్రజా సమస్యలపై పోరాడాల్సి ఉందని.. భద్రతా కారణాలు, రాజకీయ షెడ్యూల్ను చూపిస్తూ ఈ మినహాయింపు కోరే అవకాశం ఉంది.

# హైడ్రాకు కొత్త చిక్కు!



(మొదటి పేజీ తరువాయి)

ఇంత మొత్తంలో కడితే హైడ్రా ఇక మీ జోలికి రాదు అని తేల్చి చెబుతున్నారు. ఈ క్రమంలో చాలామంది చెల్లింపులు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో హైడ్రా ఉన్నతాధికారులు స్పందించారు. ఈ దందాలను అరికట్టేందుకు హైడ్రా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. హైడ్రా ప్రతినిధుల మని చెప్పుకుంటూ ఎవరైనా బెదిరింపులకు దిగితే.. నగదు అడిగితే ఏమాత్రం ఉపేక్షించకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. నేరుగా హైడ్రా కార్యాలయానికి కానీ.. అవినీతి నిరోధక శాఖకు కానీ.. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. బాధితులు తక్షణమే సమాచారం అందించేందుకు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064, హైడ్రాక్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1070 కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.

**అన్ని పోలీస్ స్టేషన్లు అప్రమత్తం...**

హైడ్రా పేరుతో వసూళ్ల పర్వం నడుస్తున్న తరుణంలో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లను అలర్ట్ చేశారు. అక్రమ నిర్మాణాలు లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై స్వతంత్రంగా, ఏకపక్షంగా ఎలాంటి చర్యలు తీసుకోబోమని సంస్థ తేల్చి చెప్పింది. కేవలం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపల్ అధికార యంత్రాంగాల నుంచి అధికారిక విజ్ఞప్తులు, ఆదేశాలు అందినప్పుడు మాత్రమే కూల్చివేతల ప్రక్రియ చేపడతామని స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించేలా శిథిలావస్థకు చేరిన ప్రమాదకర భవనాల తొలగింపు విషయంలోనూ.. మున్సిపల్ విభాగాలు కోరితేనే రంగంలోకి దిగుతామని.. తమ పేరుతో జరిగే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కూడా పేర్కొంది హైడ్రా. భద్రతా ప్రమాణాలు పాటించని హాస్టళ్ల విషయంలోనూ హైదరాబాద్ తన గడువును మరోసారి గుర్తు చేసింది. నివాసితుల ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర భవనాల్లో హాస్టళ్లు నడపడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేస్తూ.. వాటిని తక్షణమే సురక్షితమైన ప్రదేశాలకు మార్చుకోవాలని నిర్వాహకులకు ఆదేశించింది. అందుకోసం డిసెంబర్ 31 వరకు గడువు విధించింది. ఈ గడువులో ఎలాంటి మార్పులు ఉండవని కూడా స్పష్టం చేసింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థులపై బీజేపీ కీలక నిర్ణయం.. నాలుగైదు రోజుల్లో ప్రకటన

**అభ్యర్థుల పేర్లు త్వరలో వెల్లడిస్తామన్న రాంచందర్ రావు**

**ఇప్పటికే అధిష్ఠానానికి ఆశావహుల జాబితా**

**పోటీపై పార్టీ నిర్ణయమే ఫైనల్**

**అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కసరత్తు**

హైదరాబాద్, అక్టోబర్ 11: తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించిన వేళ.. తమ పార్టీ తరఫున బరిలోకి దిగేవారి పేర్లను త్వరలోనే వెల్లడిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రకటించారు. మరో నాలుగైదు రోజుల్లో ఈ ప్రక్రియపై స్పష్టత వస్తుందని ఆయన వెల్లడించడంతో పార్టీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**పోటీపై అధిష్ఠానమే నిర్ణయం**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానా లేదా అనే అంశంపై రాంచందర్ రావు స్పష్టత ఇచ్చారు. ఈ విషయంలో వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకోనని, పార్టీ ఏం చెబితే దానికి అనుగుణంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న నాయకుల పేర్లను ఇప్పటికే పార్టీ పెద్దలకు పంపినట్లు చెప్పారు. ఎవరికి అవకాశం కల్పించాలనే అంశంపై తుది నిర్ణయం అధిష్ఠానం తీసుకుంటుందని వివరించారు.

**ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి**

అభ్యర్థుల ఎంపికతో పాటు ఓటర్ల నమోదు అంశానికి కూడా బీజేపీ ప్రాధాన్యం ఇస్తోందని రాంచందర్ రావు తెలిపారు. పార్టీ నాయకులు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల కదలికలు వేగవంతమయ్యాయి.

ఇదిలా ఉండగా, రాంచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్లో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా పరిపాలనలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ భేటీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు అన్యాయం.. పనులన్నీ కొడంగల్‌కేనా?




సిద్దిపేట, అక్టోబర్ 11: ఒకప్పుడు సాగునీటి ప్రాజెక్టులతో కళకళలాడిన ప్రాంతం.. ఇప్పుడు నీటి కష్టాలు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. సిద్దిపేట అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వకుండా, ఇక్కడి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్కు తరలించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేటపై వివక్ష చూపుతోందని మండిపడ్డారు.

**పదేళ్ల ప్రగతిపై ప్రశ్నలు**

సిద్దిపేట జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రాజకీయ పదవులతో సంబంధం లేకుండా జీవితాంతం సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. అప్పట్లో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా అందిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని, వ్యవసాయానికి అవసరమైన కరెంట్ అందడం లేదని విమర్శించారు.

**కరెంట్, నీటి కష్టాలకు కారణమెవరు?**

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని హరీశ్ రావు ఆరోపించారు. ఎల్నినో ప్రభావం ఉండవచ్చనే విషయం ముందుగానే తెలిసినా, ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోకపోవడంతో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడ్డాయని అన్నారు. వ్యవసాయ మోటార్లకు 24 గంటలపాటు విద్యుత్ అందించాల్సిన పరిస్థితుల్లో కేవలం ఎనిమిది గంటలే సరఫరా చేస్తే తపస్పల్లి రిజర్వాయర్ ఎలా నిండుతుందని ప్రశ్నించారు. శ్రీశైలం, గోదావరి, కన్నెపల్లి ప్రాంతాల్లో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ మోటార్లు ఆన్ చేయకపోవడం వల్లే నీటి సమస్య ఏర్పడిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని కుప్పం వైపు తరలిస్తోందని కూడా హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

**రేవంత్ క్షమాపణ చెప్పాలి**

గతంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిరాశకు గురిచేస్తోందని హరీశ్ రావు విమర్శించారు. రైతులు పంటలు సాగు చేయవద్దని ముఖ్యమంత్రి చెబుతున్నారని ఆరోపిస్తూ, ఇది ప్రకృతి కారణంగా వచ్చిన కరువు కాదని, ప్రభుత్వ వైఫల్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే హుస్నాబాద్ ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేసేవారమని పేర్కొన్నారు. సిద్దిపేట అభివృద్ధికి గతంలో చేసిన పనులను గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాంతానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.

## మామను చంపేందుకు
# అల్లుడి ప్లాన్..

**తూముకుంట హత్య కేసులో కీలక మలుపు!**

**ఆటో డ్రైవర్ శ్రీనివాస్ హత్య వెనుక కుటుంబ వివాదాలు**

**భార్య కోర్టును ఆశ్రయించడంతో పెరిగిన విభేదాలు**

**స్నేహితులతో కలిసి హత్యకు పథకం రచించినట్లు ఆరోపణ**

**అల్లుడు బస్వరాజ్ సహా ముగ్గురు పోలీసుల అదుపులో**

సంగారెడ్డి, అక్టోబర్ 11: కుటుంబంలో మొదలైన విభేదాలు చివరకు ఓ వ్యక్తి ప్రాణాలు తీసిన ఘటనగా మారాయి. భార్యాభర్తల మధ్య గొడవలు, ఆస్తికి సంబంధించిన వివాదం నేపథ్యంలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్ హత్యకు గురైనట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం తూముకుంట అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో మృతుడి అల్లుడు బస్వరాజ్‌తో పాటు మరో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

**కోర్టు కేసుతో పెరిగిన వివాదం:** వికారాబాద్ జిల్లాకు చెందిన బస్వరాజ్‌కు శ్రీనివాస్ తన కుమార్తెను ఇచ్చి వివాహం చేశారు. అయితే కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు తలెత్తడంతో ఆమె కొన్ని నెలల క్రితం పుట్టింటికి చేరింది. అనంతరం భరణం కింద భర్త ఆస్తిలో సగం వాటా ఇవ్వాలని కోరుతూ కోర్టును ఆశ్రయించింది. ఈ పరిణామాలతో బస్వరాజ్‌కు తన భార్య కుటుంబంతో వివాదం మరింత పెరిగినట్లు సమాచారం. ఈ క్రమంలో మామ శ్రీనివాస్‌ను హతమార్చేందుకు స్నేహితులతో కలిసి ప్రణాళిక రూపొందించినట్లు దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది.

**ఆటోను కిరాయికి తీసుకుని..:** ఈ నెల 7న బస్వరాజ్ స్నేహితులు శ్రీనివాస్ ఆటోను కిరాయికి మాట్లాడినట్లు సమాచారం. ప్రయాణం మధ్యలో వారు మద్యం సేవించి, ఆటోను తూముకుంట సమీపంలోని జనసంచారం లేని ప్రాంతానికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ బస్వరాజ్, అతడి స్నేహితులు శ్రీనివాస్‌పై దాడి చేసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**మృతదేహం, ఆటోకు నిప్పు:** హత్య అనంతరం ఆనవాళ్లు లేకుండా చేయాలనే ఉద్దేశంతో మృతదేహంతో పాటు ఆటోపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సమాచారం. అనంతరం నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాల సాయంతో దర్యాప్తు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కుటుంబ వివాదం హత్యకు దారితీసినట్లు ప్రాథమికంగా వెల్లడైనప్పటికీ, కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటనతో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. యాసంగి సాగు వద్దు..

**రైతులకు మంత్రి పొంగులేటి కీలక సూచన**

**యాసంగి సాగుపై ప్రభుత్వం విజ్ఞప్తి**

**ఎల్‌నినోతో వర్షాలు తగ్గే అవకాశం ఉందన్న మంత్రి**

**భవిష్యత్తులో తాగునీటి అవసరాలకూ ఇబ్బందులు రావొచ్చని హెచ్చరిక**

**ఇప్పటికే పంటలు వేసిన వారికి నీరందించే ప్రయత్నం**

**నీరు, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని సూచన**



**ఖమ్మం, అక్టోబర్ 11:** రైతులు వచ్చే యాసంగి పంటల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవచ్చన్న అంచనాల నేపథ్యంలో నీటి లభ్యతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని యాసంగి సాగుకు దూరంగా ఉండాలని ప్రభుత్వం రైతులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు.

**సాగునీటితో పాటు తాగునీటికీ సవాలే!:** వర్షాలు తగ్గితే రిజర్వాయర్లు, ఇతర నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశముందని మంత్రి తెలిపారు. వ్యవసాయానికి నీటిని అందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం కూడా కష్టతరంగా మారవచ్చని పేర్కొన్నారు. అందువల్ల అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

**ఇప్పటికే పంటలు వేసిన రైతులకు భరోసా:** ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పొంగులేటి భరోసా ఇచ్చారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటలకు వీలైనంత మేర నీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అయితే, రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని తదుపరి పంటల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**విద్యుత్ వినియోగంలోనూ జాగ్రత్త:** నీటి పొదుపుతో పాటు విద్యుత్‌ను కూడా అవసరమైన మేరకే ఉపయోగించాలని మంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీరు, విద్యుత్ రెండింటినీ బాధ్యతగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు తగ్గించుకోవాలంటే ఇప్పటి నుంచే వనరులను ఆదా చేసే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# చింతచెట్టు కింద పవన్ కల్యాణ్..

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం జిల్లా, అక్టోబర్ 11: అధికార హోదాలో ఉన్న నేతలు ప్రజలను కలవడం ఒక ఎత్తయితే.. మారుమూల గిరిజన గ్రామానికి వెళ్లి, వారితో కలిసి కూర్చుని కష్టాలను తెలుసుకోవడం మరో ఎత్తు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం రాకోట గిరిశిఖర గ్రామంలో ఇదే తరహాలో పర్యటించారు. చింతచెట్టు కింద రచ్చబండపై కూర్చుని గిరిజనుల మాటలు విన్నారు. వారి సమస్యలకు పరిష్కారాలు చూపడంతో పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్రణాళికను ప్రకటించారు.

**గిరిజన ప్రాంతాలకు రహదారుల వరం**

పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో 'అడవి తల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్.. మొత్తం రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఈ ప్రణాళికలో భాగంగా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నారు. రాకోట, కాకవాడ, సువర్లవాడ, వేములకొండ గ్రామాలకు రాకపోకలు మెరుగుపరిచేలా 3.4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2.29 కోట్లతో శంకుస్థాపన చేశారు. కొండ ప్రాంతాల్లో రోడ్లు వేయడం సవాలుతో కూడుకున్నదని పేర్కొంటూ, నిర్మాణాల నాణ్యతను స్థానికులు కూడా పరిశీలించాలని సూచించారు.

**ప్రజల సమస్యలకు అక్కడికక్కడే స్పందన**

రాకోటలో చింతచెట్టు కింద నిర్వహించిన 'మాటా-మంతి' కార్యక్రమంలో స్థానికులు విద్య, వైద్యం, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల మరమ్మతులు, అభివృద్ధికి రూ.20 లక్షలు,



గ్రామ ఆరోగ్య కేంద్రానికి రూ.15 లక్షలు, హనుమాన్ ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయించారు. పరిసర గిరిజన గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు వివిధ పథకాల కింద సుమారు రూ.5 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. స్థానిక పాఠశాలను సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. వెదురు ఉత్పత్తులపై ఆధారపడిన కుటుంబాలను కలిసి, వారి జీవనోపాధికి ప్రభుత్వ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.

**వైసీపీ పంచాయతీలకూ నిధులిచ్చాం**

అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాలకు తావులేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీ మద్దతున్న గ్రామ పంచాయతీలకు సైతం అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఏ పార్టీకి చెందిన గ్రామమైనా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన నిధులను ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడం, వాటిని తొలగించడం వంటి పనులకు ఖర్చు చేశారని ఆరోపించారు. ఆ మొత్తాన్ని గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి వినియోగించి ఉంటే ఎంతో ప్రయోజనం కలిగేదని వ్యాఖ్యానించారు.

**స్థానిక ఎన్నికల్లో జనసేనకు ప్రాధాన్యం ఇవ్వాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల సమయంలో జనసైనికులు, వీరమహిళలు చేసిన కృషిని గుర్తుచేస్తూ.. పొత్తు ధర్మాన్ని గౌరవించి జనసేన కార్యకర్తలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నేతలను కోరారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో పాటు ఉద్యానవనాల అభివృద్ధి, పర్యాటక రంగానికి ప్రోత్సాహం, మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాల విస్తరణపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. అటవీ అనుమతులను వేగవంతం చేసి సెల్ టవర్లు, రహదారుల పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలను భయపెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని, తప్పులను ప్రశ్నించడంతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



# మహనీయుల చరిత్రను రాజకీయాలకు వాడుకోవద్దు: జగ్గారెడ్డి

- శివాజీ మహారాజ్ అందరివాడు.. ఒక మతానికి పరిమితం చేయొద్దు
- కులమతాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే శివాజీ లక్ష్యం
- శివాజీ చరిత్రను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందుతున్నారు
- శివాజీ వీరత్వం, పాలనా దక్షతను యువత తెలుసుకోవాలి
- సంగారెడ్డి బైపాస్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమిపూజ
- శివాజీ పాలనలో ముస్లిం అధికారులకు కీలక బాధ్యతలు
- రాజ్యాల మధ్య యుద్ధాలకు మతం రంగు పులమడం సరికాదు
- ప్రజా సంక్షేమం.. రాజ్య భద్రతే శివాజీ పాలనకు ప్రాధాన్యం
- చరిత్రను వక్రీకరించొద్దు.. మహనీయుల ఆశయాలను గౌరవించాలి
- శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు.. ప్రజా నాయకుడు






సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 11: ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని, ఆయనను గొప్ప ప్రజా నాయకుడిగా గుర్తించాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శివాజీ మహారాజ్ చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదని జగ్గారెడ్డి అన్నారు. శివాజీ పాలనలో ముస్లింలు కూడా ఉన్నత పదవుల్లో పనిచేశారని, దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి అధికారులు కీలక బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. శివాజీకి కులమతాల కంటే తన రాజ్యంలోని ప్రజల సంక్షేమం, రాజ్య భద్రతే ముఖ్యమని అన్నారు. రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలకు మతపరమైన రంగు పులమడం సరికాదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. శివాజీ మహారాజ్ గొప్ప వీరుడని, ఆయన వీరత్వం, పాలనా దక్షత, ప్రజల పట్ల చూపిన నిబద్ధత గురించి యువత అధ్యయనం చేయాలని సూచించారు. మహనీయుల చరిత్రను రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని ఆయన పేర్కొన్నారు.



## క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా దాండియా ఉత్సవం--2026

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాద్రి తన్విశ్రీ




పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో ఉన్న క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో దాండియా ఉత్సవం--2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ సతీమణి మాద్రి తన్విశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన్విశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతాభావాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. వేడుకలను చక్కగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐజీ కాలనీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సింధు ఆదర్శ్ రెడ్డి

### ఈ నెల 18న సద్దుల బతుకమ్మ.. 20న దసరా వేడుకలు






రామచంద్రాపురం, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 11: భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీ సొసైటీ ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ విశిష్టతను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అలాగే, ఈ నెల 18న ఎల్ఐజీ కాలనీ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు, 20న దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా వేడుకల అనంతరం రావణాసుర దహనం కార్యక్రమం కూడా ఉంటుందని వెల్లడించారు. కాలనీ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## కేశంపేట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బి శ్రీనివాస్ ..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బి శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ నరహరి బదిలీపై వెళ్ళాడు. ఆయన స్థానంలో షాద్ నగర్ రూరల్ సిఐ శ్రీనివాస్ కేశంపేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.




## గ్రామీణ యువతకు క్రీడలతో పాటు నైపుణ్య శిక్షణ..!

**భువనగిరిలో పసల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 32 జట్ల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**ఏఐ, రోబోటిక్స్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్ శిక్షణ వరకు.. గ్రామీణ విద్యార్థులకు అండగా పసల ఫౌండేషన్**




భువనగిరి, క్రైమ్ మిర్రర్: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడమే లక్ష్యంగా పసల ఫౌండేషన్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని సంస్థ అధినేత విక్రమ్ సాగర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో ఐదు రీజియన్ల పరిధిలోని 32 క్రికెట్ జట్లతో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ శంకర్ నాయకతో కలిసి ప్రారంభించినట్లు వెల్లడించారు.

**క్రీడలతో యువతలో ప్రతిభకు ప్రోత్సాహం**

క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు విక్రమ్ సాగర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు తగిన అవకాశాలు కల్పించి, వారి ప్రతిభను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**ఏఐ, రోబోటిక్స్‌తో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఏఐ, రోబోటిక్స్, సీఏ ఫౌండేషన్‌తో పాటు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ అందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**అక్టోబర్ 18న ప్రత్యేక కార్యక్రమం**

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత అన్ని రంగాల్లో సాధికారత సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు విక్రమ్ సాగర్ వివరించారు. అక్టోబర్ 18న మరో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసల ఫౌండేషన్ ఫౌండర్/చైర్మన్ అర్జున్ మదను, సీఈవో గోకుల్ రమణ, కార్యవర్గ సభ్యులు వై. రాజా, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి కృషి...

### సర్పంచ్ బీసా కవితా కరుణాకర్ రెడ్డి

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలోని బీసీ కాలనిలో గ్రామపంచాయతీ నిధులు నాలుగు లక్షల యాభై వేల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సర్పంచ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు లచ్చి రామ్ నాయక్, పొగుల నర్సింలు, నరేష్, కావలి వసంత, చాపల కృష్ణమ్మ, కందెన సంతోష శివయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య, మాజీ ఎంపీటీసీ రంగయ్య, నరసింహారెడ్డి, గుత్తి శేఖర్, లాలమోని చంద్రయ్య, రాఘవాచారి, రామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గుత్తి పాపయ్య, అంతయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవ భక్తి భావం కలవారు ఈవో భాస్కర్

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 11:** సేవా భావంతో పాటు భక్తి శ్రద్ధలు గల అధికారి ఇమ్మడి భాస్కర్ అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ఆదివారం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని దర్శించుకుని దేవాలయం కార్యానిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ను కలిసి ఘనంగా సన్మానించారు. వందల సంవత్సరాల క్రితం మూసుకపోయిన రామప్ప దేవాలయం ప్రధాన సోమసూత్ర ద్వారాన్ని భారత పురావస్తు శాఖ అధికారులను సమన్వయం చేసుకొని ఐదు నెలల కాలంలో సమస్యను పరిష్కరించడం గొప్ప విషయం అని అన్నారు. మరి కొన్ని వివిధ సమస్యలను కూడా దాతల సహకారంతో భక్తులకు సౌకర్యమైన పనులు చేయడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగం పట్ల నిబద్ధత తన విధుల్లో అలసత్వం లేకుండా పనిచేసే వ్యక్తిత్వం గల వ్యక్తి ఈవో భాస్కర్ అని కొనియాడారు. వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ఇంకా ఏదో చేయాలనే తపన గల వ్యక్తిత్వం ఉన్న అధికారి భాస్కర్ అని, రామప్ప దేవాలయం కోసం మరిన్ని అభివృద్ధి పనులు చేసి ఉన్నతమైన అధికారిగా పేరు సంపాదించుకోవాలని ప్రవీణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్ ,జిల్లా వైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి రమేష్ ,రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి శిరుప సతీష్ ,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు అక్కల రగోతం, ములుగు యూనిట్ ఆవోపా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి సీనియర్ వ్యాపారవేత్తలు అక్కినపల్లి ప్రభాకర్ ఇమ్మడి రమణయ్య లు పాల్గొన్నారు

## దశ దినకర్మలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని దాసరి నర్సమ్మ గత పది రోజుల క్రితం మరణించడం జరిగింది. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశ దినకర్మలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నాయకులతో కలిసి దాసరి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులైన దాసరి నర్సింలు,దాసరి కరుణాకర్, దాసరి ప్రభాకర్, ఓదార్చి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చౌడపూరు మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రైతుబంధు కుల్కచర్ల మండల మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీ రాజు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ మందిపాల్ వెంకట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరిగి అశోక్, బిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండలం మాజీ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

## రంగురంగుల పూల బతుకమ్మలతో సందడి చేసిన ఆడపడుచులు.. ఆటపాటలతో మార్మోగిన కాలనీ



**బాలానగర్, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించి, అందంగా ముస్తాబైన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు, ఆడపడుచులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. 'ఒక్కేసి పువ్వేసి చందమామ..' అంటూ ఆలపించిన జానపద గీతాలు కాలనీ వీధుల్లో మారుమోగాయి. ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగను జరుపుకోవడం చూపరులను ఆకట్టుకుంది. తెలంగాణ నేల ప్రత్యేకతను, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ నవజీవన్ నగర్ కాలనీలో సంప్రదాయబద్ధంగా కొనసాగింది. పూల సోయగాలు, మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో కాలనీ అంతా పండుగ శోభను సంతరించుకుంది. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. మహిళలందరూ కలిసికట్టుగా పాల్గొని ఆనందంగా జరుపుకున్న ఈ బతుకమ్మ సంబరాలు నవజీవన్ నగర్ కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి పట్ల వారికున్న అభిమానానికి ఈ వేడుకలు అద్దం పట్టాయి. పూల పండుగైన బతుకమ్మను భక్తి, ఆనందం, సంప్రదాయాల సమ్మేళనంగా జరుపుకుంటూ కాలనీవాసులు పండుగ సందడిని మరింత పెంచారు.

# కార్మికుల సేవలకు ఘన సన్మానం.. నగదు బహుమతుల అందజేత!

## రామకృష్ణ వీధిలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు.. ఐదేళ్లుగా కొనసాగుతున్న సేవా కార్యక్రమం



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** సమాజ అభివృద్ధిలో కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారి కృషి వల్లే కాలనీలు పరిశుభ్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉంటాయని గుర్తించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. దసరా పండుగను పురస్కరించుకొని కాలనీలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న సుమారు 50 మంది కార్మికులను ఘనంగా సన్మానించి, నగదు బహుమతులను అందజేసింది. కాలనీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, వారికి గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఐదేళ్లుగా కార్మికులకు గౌరవం.. సేవలకు గుర్తింపు**

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా కాలనీలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్లు, పారిశుధ్య కార్మికులు, వీధి దీపాల నిర్వహణ సిబ్బంది, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ శాఖలకు చెందిన కార్మికులను సన్మానించి నగదు బహుమతులు అందజేయడం గత ఐదేళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. కాలనీలో పనిచేస్తున్న కార్మికుల కృషి, అంకితభావం వల్లే రామకృష్ణ వీధికి మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. వారు అందిస్తున్న సేవలను గుర్తించి, పండుగ వేళ వారితో ఆనందాన్ని పంచుకోవడం తమకు ఎంతో సంతోషంగా, గర్వకారణంగా ఉందన్నారు. అసోసియేషన్ కార్యదర్శి రామచంద్ర రావు మాట్లాడుతూ, కాలనీవాసులు, కార్మికులు, సంక్షేమ సంఘం సభ్యుల మధ్య ఉన్న పరస్పర సహకారం, ఐకమత్యమే కాలనీ అభివృద్ధికి ప్రధాన బలమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఒకరికొకరు సహకరించుకోవడం వల్లనే కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించ గలుగు తున్నామని తెలిపారు. కార్మికుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. సుమారు వందమంది పాల్గొన్న కార్యక్రమం ఈ సన్మాన కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు చెంగల్రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీధర్, జి. ప్రసాద్, సూర్యనారాయణ, కిషోర్, నారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల తరపున కుమార్, జవాన్, నాగరాజు, విజయ్ చారి, శ్రీనివాస్, యాకయ్య, అనసూయమ్మ, వెంకటమ్మ, ఆటో సురేష్, శీను, టైగర్ శీను, భాస్కర్, చల్లారావు తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో సుమారు వందమంది పాల్గొని కార్మికులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కార్మికులను సన్మానించి, నగదు బహుమతులు అందజేసి వారి సేవలను గుర్తించడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు, కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తూ, అందరి సహకారంతోనే రామకృష్ణ వీధి అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. కార్మికుల శ్రమకు గౌరవం.. వారి సేవలకు గుర్తింపు.. సమాజ ఐకమత్యానికి ప్రతీకగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం నిలిచింది.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# హనుమాన్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

## దుర్గాదేవి మాలలు ధరించిన 10 మంది సభ్యులు..

## తొలి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం



**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి పట్టణంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ నగర్ యూత్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి వివిధ రూపాలకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హనుమాన్ నగర్ యూత్‌కు చెందిన 10 మంది సభ్యులు దుర్గాదేవి మాలలు ధరించి నిష్ఠతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పురోహితుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**తొమ్మిది రోజులు.. తొమ్మిది రూపాలు:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా, రెండో రోజు గాయత్రీ దేవిగా, మూడో రోజు అన్నపూర్ణాదేవిగా, నాలుగో రోజు వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవిగా, ఐదో రోజు లలితా త్రిపుర సుందరి దేవిగా, ఆరో రోజు మహాలక్ష్మీదేవిగా, ఏడో రోజు సరస్వతీ దేవిగా, ఎనిమిదో రోజు కనకదుర్గాదేవిగా, తొమ్మిదో రోజు మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. పదో రోజు రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పించనున్నారు. అదే రోజు సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర నిర్వహించనున్నారుఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, గండేటి పండు గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, దోసాడ శేఖర్ రెడ్డితో పాటు హనుమాన్ నగర్ యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు



# శంకర్‌పల్లిలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు. మహిళల ఆటపాటలతో పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని మహిళలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగను తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

# కామేశ్వరాలయ పునరుద్ధరణ కోసం ప్లేట్ లోడ్ పరీక్షలు



**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 10::** యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రమైన పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం పరిధిలోని కామేశ్వరాలయం పునరుద్ధరణ కోసం శనివారం పురవస్తు శాఖ అధికారుల బృందం ప్లేట్ లోడ్ పరీక్షలు నిర్వహించింది. హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన భారత పురావస్తు శాఖ సాంకేతిక బృందం, ఎంటీఎల్ఎస్ (మీూా) ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) మరియు ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన ప్రముఖ రిటైర్డ్ జియోటెక్నికల్ నిపుణుల భాగస్వామ్యంతో జియోటెక్నికల్ పరిశోధనలు నిర్వహించింది. పాలంపేటలోని రామప్ప దేవాలయంలో ఉన్న కామేశ్వరాలయానికి సంబంధించి, తొలగించిన నిర్మాణ భాగాలను తిరిగి అమర్చడం కోసం, మెరుగుపరిచిన, స్థిరీకరించిన భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి ఇటీవల పూర్తయిన పునాది ప్రాంతంలో ఈ పరిశోధనలు జరిపారు. ఇందులో భాగంగా ఐఎస్ కోడ్ ప్రమాణాలు (IS Code Standards) 1888 మరియు 2720 ప్రకారం ప్లేట్ లోడ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు నిర్దేశిత కోన్ల నుండి చెదరని మట్టి నమూనాలను (బఅఎఅర్బతీఎవఎ ంశీఅశ్రీ ఖఎ-జూశ్రీవం) సేకరించారు. రూ. 2.89 కోట్ల వ్యయంతో భారత పురావస్తు శాఖ ఇటీవల ఈ పునాది పనులను పూర్తి చేసింది. కామేశ్వరాలయం యొక్క పైనిర్మాణాన్ని తిరిగి నిర్మించడానికి రూ. 6.89 కోట్ల విలువైన టెండర్ల ఆమోద ప్రక్రియ ప్రస్తుతం పరిశీలనలో ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యులు, నిట్ రిటైర్డ్ ప్రొపేసర్ పాండు రంగారావు, డీఈ కృష్ణ చైతన్య, సీఏలు మల్లేష్, అజిత్, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ లో కులమతాలకతీతంగా గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు

## పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్




**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోనీ ఈద్గాలో నిర్వహించిన పవిత్ర గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం అని, కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసిమెలసి ఎన్టిఆర్ నగర్ లో నిర్వహించడం మంచి పరిమాణం అన్నారు . మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖలీమ్, షకీర్, సత్తార్, నవాజ్ రామకృష్ణ, నిజామ్ యాస్మిన్, మోహముద తదితరులు పాల్గొన్నారు.

# ఆస్బెస్టాస్ కాలనీలో వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు





## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట

## బతుకమ్మ పోటీల్లో విజేతలకు చీరలు, ప్రశంసాపత్రాల ప్రదానం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆస్బెస్టాస్ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆస్బెస్టాస్ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ--పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో అనుముల స్వప్న కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల సందడి, బతుకమ్మ పాటలు, సంప్రదాయాల నడుమ ఉత్సాహభరితంగా సాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు మహిళల్లో ఐక్యతను పెంపొందించి, వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బతుకమ్మ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, తంగేడు తదితర రంగురంగుల ప్రకృతి పూలతో బతుకమ్మలను అత్యంత అందంగా అలంకరించి తీసుకువచ్చారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలు చూపరులను ఆకట్టుకోగా, పండుగ ప్రాంగణమంతా పూల పరిమళాలు, మహిళల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విజేతలను ఎంపిక చేసి వారికి చీరలు, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతోపాటు తెలంగాణ పండుగల ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని సంబంధానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకలు కాలనీవాసుల్లో ఆనందోత్సాహాలను నింపాయి. సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్న మహిళలు తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పారు. ఇటువంటి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు మహిళలకు ప్రోత్సాహం అందించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేష్‌తోపాటు శివకేశవ గౌడ్, రఫీక్, మహమూద్, విజయ్, గంధం శ్రీనివాస్, వాసాల రమేష్, మురళి, క్రాంతి రాథోడ్, లక్ష్మీ నరసింహ, ఎల్. సిద్దయ్య, పొన్నాల నాగరాజు, మున్నా తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ ఆడపడుచుల సంప్రదాయానికి అద్దం పట్టిన ఈ ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఆస్బెస్టాస్ కాలనీలో పండుగ శోభను నింపాయి.



# దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆగమన కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్

**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ కనకదుర్గమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం లో దేవీ శరన్నవరాత్రుల ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అమ్మవారి ఆగమన కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి "ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ" యువ నాయకులు ప్రదీప్ రెడ్డి ఆహ్వానం మేరకు "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ హాజరై అమ్మవారి ఆగమన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దసరా శరన్నవరాత్రులు ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళలు, భక్తులు, టీం పట్వారీ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం

## ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ, చాలీస్ మాఖాన్ లోనీ దర్గాలో నిర్వహించిన పవిత్ర గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం అని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసిమెలిసి జరుపుకోవాలని తెలియచేశారు. విభిన్న మతాలు, భిన్న విశ్వాసాలు మన సమాజానికి బలమే కానీ విభజనకు కారణం కాకూడదని అన్నారు. ప్రేమ, శాంతి, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజ అభివృద్ధికి పునాదని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, సిహెచ్.భాస్కర్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, ఖాజా, ఖలీమ్, మహేష్, షకీర్, సత్తార్, యాస్మిన్, మోహముద తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మిదేవిగూడెం లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## బాల త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

వేములపల్లి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు సూర్యకుమార్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బాల త్రిపుర సుందరి దేవిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి పూజించడం సంప్రదాయంగా వస్తోంది. ఇందులో భాగంగా తొలిరోజు బాల త్రిపుర సుందరి రూపంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లోనూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.–



# బాలానగర్‌లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

## సంబరాలను విజయవంతం చేసిన మహిళలకు, నాయకులకు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు





**బాలానగర్, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలానగర్ దుర్గామాత ఆలయం సమీపంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయడంలో సహకరించిన మహిళలకు, బీఆర్ఎస్ మహిళా నాయకులకు, స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భావితరాలకు వాటి ప్రాధాన్యతను తెలియజేసేలా ఇటువంటి పండుగలను సమిష్టిగా నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల భాగస్వామ్యంతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపు

## ప్రారంభించిన జనసేన నాయకులు ముమ్మరెడి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, గాయత్రి నగర్ డివిజన్ వేవేకానంద నగర్ రాయల్ ఓక్స్ స్కూల్ లో జనసేన పార్టీ వీర మహిళల ఆధ్వర్యంలో రివైవ్ మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, స్థానిక ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డయాబెటిక్ ఫుట్, వెరికోవెన్స్, రక్తనాళాలు, సాధారణ ప్రసవం, మోకాళ్ళ సమస్య, మెదడు వ్యాధులు, చిన్నపిల్లల డాక్టర్, అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగై...

# మూసాపేట్ లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు పొందిన మాజీ కార్పొరేటర్లు



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మూసాపేట్ మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారం శ్రీశైలం గౌడ్, సప్పిడి శ్రీనివాస్, సప్పిడి జగన్మోహన్, నరేందర్, తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

## రైతులు రెండో పంట సాగు చేసి ఇబ్బందులు పడొద్దు

## కేంద్రాన్ని కలిసి ప్రత్యేక ప్యాకేజీ కోరుతాం: ఎమ్మెల్యే కసిరెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎల్‌నినో ప్రభావంతో జల వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా విద్యుత్తు కొరత పరిస్థితులు నెలకొన్నాయని, యూనిట్‌కు రూ.15 చెల్లించేందుకు సిద్ధమైనా విద్యుత్తు లభించని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. భూగర్భ జలమట్టాలు పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ఇప్పటికే సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రెండో పంట సాగు చేసి ఇబ్బందులు పడవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణ పరిస్థితులను వివరిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడంతో పాటు జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.

# రైతు నేస్తం -- ముఖ్యమంత్రి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం విజయవంతం చేయండి

## నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారి శివ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని ప్రజా ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు, రైతు సోదర సోదరీమణులకు నాంపల్లి రైతు వేదిక, టీ.పి గౌరారం రైతు వేదికల యందు రైతు నేస్తం -- ముఖ్యమంత్రి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొని విజయవంతం చేయగలరు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్న "రైతు నేస్తం" కార్యక్రమం సోమవారం 12.10.2026 ఉదయం 10:00 గంటల రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఈ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ సీజన్‌కు పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించబడుతుంది. మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు ఈ రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు అని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారి శివ కోరారు.

# సూరారం ఆలయంలో..
# 'దేవీ నవరాత్రుల కోలాహలం'

**వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు**

**బాలాత్రిపుర సుందరీదేవి రూపంలో అమ్మవారి తొలిరోజు దర్శనం**

**తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**అమ్మవారి ఆశీస్సులు పొందాలని అర్చకులు వంగల సత్యనారాయణ చార్యుల పిలుపు**





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శ్రీ శివాకేశవ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులు కోరారు.

**తొమ్మిది రోజులూ.. తొమ్మిది రూపాల్లో అమ్మవారి దర్శనం!**

దసరా నవరాత్రుల సందర్భంగా అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 20 వరకు అమ్మవారికి వివిధ రూపాల్లో పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఆయా రోజులకు సంబంధించిన పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 11, ఆదివారం: శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా ముదురు పసుపు వర్ణం, నైవేద్యంగా పొంగలి, రవ్వకేసరి, పాయసం సమర్పించనున్నారు.

**అక్టోబర్ 12, సోమవారం:** శ్రీ గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవచ్చు. పసుపు వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ అలంకరణ చేసి, అల్లప్పుగారెలు, పులిహోర, దద్దోజనం, పానకం నైవేద్యంగా సమర్పించనున్నారు.

**అక్టోబర్ 13, మంగళవారం :** శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గోధుమ వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ కట్టెలి అన్నం, దధ్యోజనం, పొంగలి, మిఠాయిలు సమర్పించనున్నారు.

**అక్టోబర్ 14, బుధవారం:** శ్రీ చండీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. పంచాయ వర్ణంతో అలంకరణ చేసి, పులిహోర, పెసర గారెలు నైవేద్యంగా సమర్పించనున్నారు.

**అక్టోబర్ 15, గురువారం :** శ్రీ లలితాదేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరగనున్నాయి. ఆకుపచ్చ వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ పాశాన్నం నైవేద్యంగా సమర్పించనున్నారు.

**అక్టోబర్ 16, శుక్రవారం :** శ్రీ సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. తెలుపు వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ పూజలు నిర్వహించి, పరవడి, పుస్తకాలు సమర్పించనున్నారు.

**అక్టోబర్ 17, శనివారం:** శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారిని పూజించనున్నారు. గులాబీ వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ క్షీరాన్నం, గారెలు, పులిహోర నైవేద్యంగా సమర్పించనున్నారు.

**అక్టోబర్ 18, ఆదివారం:** శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఎరుపు వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ పులిహోర, పాయసం నైవేద్యంగా సమర్పించనున్నారు.

**అక్టోబర్ 19, సోమవారం :** శ్రీ మహిషాసురమర్ధినీదేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. నీలి వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ మహాప్రసాదాలు, బెల్లంపంతో నైవేద
్యం సమర్పించనున్నారు.

**అక్టోబర్ 20, మంగళవారం :** శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారంతో నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. కావ్య వర్ణానికి ప్రాధాన్యతనిస్తూ పూజలు నిర్వహించి, బూరెలు, అడ్డెలు నైవేద్యంగా సమర్పించనున్నారు.

**భక్తిశ్రద్ధలతో పాల్గొనాలి: అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులు**

దసరా నవరాత్రులు అమ్మవారి ఆరాధనకు ఎంతో విశిష్టమైనవని సూరారం శ్రీ శివాకేశవ ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అర్చకులు సూచించారు.



## బీటి రోడ్డు పనులను పరిశీలించిన కుల్కచర్ల పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలోని హిర్లవాగు తండా గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన నచ్చావ్ కుంట తండాకు వెళ్తున్న బీటి రోడ్డు పనులను కుల్కచర్ల వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎక్కడా రాజీ పడవద్దని కాంట్రాక్టర్ కు సూచించారు. గ్రామ ప్రజలకు ఎంతో కాలంగా ఉన్న రోడ్డు సమస్య త్వరలో పరిష్కారం కానుందని, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నాణ్యమైన రోడ్డు వేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సలీమ్ , గ్రామ పెద్దలు. వాల్య నాయక్.రాజు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మరబోయిన అనిల్ కుమార్ యాదవ్...



క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: నియోజకవర్గం పరిధిలోని మజీద్ బండలో జరిగిన నవరాత్రి ఉత్సవాల ప్రారంభ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మరబోయిన మహేష్ యాదవ్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కూసుమంచి మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సునీల్‌దత్‌లతో కలిసి లబ్ధిదారులకు మొత్తం రూ. 30,03,480 విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా ప్రజా పాలన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, సర్పంచ్ కొండా కృష్ణవేణి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజరాజేశ్వరి మాతాకు పంచామృత అభిషేకం

**ఇక్కత్ పట్టు వస్త్రాన్ని అందజేసిన మాస్టర్ వీవర్ జూలూరు ఆంజనేయులు-పద్మ దంపతులు**





**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మర్కోండేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాశ్వరి మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. ఇట్టి ఇక్కత్ పట్టు వస్త్రాన్ని అమ్మవారికి మాస్టర్ వీవర్ జూలూరుఆంజనేయులు-పద్మ దంపతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ కోమటి వీరేశం, ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారు కోడి గిరిబాబు, అధ్యక్షకార్యదర్శులు గుర్రం భిక్షమయ్య, గంజి శ్రీను, కౌన్సిలర్ కటకం రమేష్, మాజీ కౌన్సిలర్ గుంటి వెంకటేశం, చేనేత సహకర సంఘం ప్రధాన కార్యదర్శి గంజి అశోక్, మాస్టర్ వీవర్లు జూలూరు ఆంజనేయులు, గంజి యాదగిరి, చిలుకూరి రామ్మూర్తి, కలిమికొండ మహేష్, కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకన్న, చేనేత పరిరక్షణ సేవాసమితి(సీపీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, గంజి భిక్షం,రావిరాల నగేష్(బోర్ బండి), ఉభయదేవాలయాల పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి..

### జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా రెండవ రోజు బతుకమ్మ సంబరాలు**

**సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అటుకుల బతుకమ్మ వేడుకలు**





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా ఖమ్మం కలెక్టరేట్‌లో ఆదివారం రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని అన్నారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఆనందోత్సాహాల మధ్య నిర్వహించే బతుకమ్మ వేడుకలు సామాజిక ఐక్యతను, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



చండూరు, క్రైమ్ మిర్రర్:స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ కార్లో, ఫాదర్ శౌరి, ప్రిన్సిపాల్ ఫాదర్ అనూప్, వైస్ ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ కార్లో, ప్రిన్సిపాల్ ఫాదర్ అనూప్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి పట్ల అవగాహన పెంపొందుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూకట్ పల్లి నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ గా చున్నుపాషా నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ**



**కూకట్ పల్లి, అక్టోబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** క్నరీకట్ పల్లి నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ గా మహమ్మద్ చున్నుపాషా నియామకమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ ఆధ్వర్యంలో ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ముందుకు వెళ్లాలని, పార్టీ అధిష్టానం సూచనలు మేరకు అనుగుణంగా కార్యకర్తలను సమన్వయంతో పని చేస్తూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చే దిశగా పని చయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ రెడ్డి, శివ, రాజేంద్రప్రసాద్, సంజీవ్, సుబ్బారెడ్డి, నాగేష్, బాబర్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

## పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న యువకులు, కార్యకర్తలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన యువకులు, కార్యకర్తలు చేరారు. ఆదివారం బాబుల్ రెడ్డి నగర్, మోహన్ రెడ్డి నగర్, శ్రీరామ్ నగర్ బస్తీలకు చెందిన పలువురు నాయకులు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నూతన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నిస్తున్న తీరు తమను ఆకర్షించిందని తెలిపారు. ముఖ్యంగా భూసేకరణ పేరుతో పేదల భూములకు సంబంధించిన సమస్యలు తలెత్తుతున్న సమయంలో బాధితులకు అండగా నిలుస్తూ కార్తీక్ రెడ్డి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, రాము యాదవ్, మైసీ రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, రాజేష్ యాదవ్, రామస్వామి, మోహన్, ఆనంద్, భాస్కర్ నేత, మల్లేష్ నేత తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సురేష్ ముదిరాజ్ టీం, సాజిద్ టీం, సయ్యద్ టీం, కార్తీక్ టీం, వినయ్ కుమార్ టీమ్‌లకు చెందిన కార్యకర్తలు ఉన్నారు.



# మూసీ సుందరీకరణ పేరుతో అదనపు భూసేకరణ ఆపాలి

### మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, బండ్లగూడ జాగీర్ వాసులు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మూసీ సుందరీకరణ పేరుతో బఫర్ జోన్‌కు మించి భూముల సేకరణ చేపట్టవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, బండ్లగూడ జాగీర్‌లోని దర్గా కాలేజ్ ప్రాంత నివాసితులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం ఉదయం ఆయన అధికారిక నివాసంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే బఫర్ జోన్ పరిమితిని దాటి 500 మీటర్ల వరకు భూములు సేకరించాలనే ప్రతిపాదనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని స్థానికులు తెలిపారు. బఫర్ జోన్ పరిధిలో అవసరమైన భూములను మాత్రమే సేకరించాలని, ఇతర అభివృద్ధి పనులు, హోటళ్ల నిర్మాణాల కోసం అదనపు భూములను సేకరించే ఆలోచనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములు కోల్పోయే పరిస్థితి నుంచి కాపాడాలని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. కీలకమైన భూసేకరణ నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత మంత్రుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. స్థానికుల ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# రాజేంద్రనగర్‌లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని డైరీ ఫారం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సూరిబాబు పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, నర్సింగరావు, ఈ. వేణుగోపాల్, కే. రామకృష్ణ రాజు, బాబు రాజు, సతీష్, ఆంజనేయులు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# 70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు..

## హైదరాబాద్‌లో ఇద్దరి అరెస్ట్

- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్
- ఈ ఖాతాల ద్వారా రూ.70 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు గుర్తింపు
- దేశవ్యాప్తంగా 450 సైబర్ కేసులతో ఈ అకౌంట్లకు సంబంధం
- పాత రూపాయి నోటు మోసం కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన భారీ నెట్‌వర్క్

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదలె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు. ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ఞ లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ తెలిపారు.

# దివ్యసాకేత క్షేత్రంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### శ్రీ మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం..

### ఘనంగా శ్రీయాగం, స్వామివారికి ప్రత్యేక అభిషేకం







**గండిపేట(క్రైమ్ మిర్రర్):** దివ్యసాకేత క్షేత్రం, స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజులపాటు నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగనున్నాయి. ఉత్సవాల తొలిరోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీయాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే చిత్తా నక్షత్రం సందర్భంగా శ్రీ సాకేత రామచంద్రస్వామివారికి విశేష అభిషేకం నిర్వహించారు. అమ్మవారి ప్రత్యేక అలంకరణ, శ్రీయాగం, స్వామివారి అభిషేక కార్యక్రమాలతో దివ్యసాకేత క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తొలి రోజే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లోనూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగనున్నాయి.

# ఆశా వర్కర్ల హక్కుల కోసం గొంతెత్తితే అక్రమ అరెస్టులా?



### కొడంగల్‌లో ఆశా వర్కర్ల సమావేశానికి అనుమతి లేదంటూ ఆశ వర్కర్లను నాయకులను అరెస్టు.

### పరిగి పోలీస్ స్టేషన్‌లో ఆశా వర్కర్లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు కే మహేష్ రెడ్డి పి నరేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్ల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవుతున్న బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషాలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరిగి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అరెస్టయిన నాయకులను, ఆశా వర్కర్లను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కొడంగల్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఆశా వర్కర్లు తమ సమస్యలు, హక్కులపై చర్చించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి అనుమతి లేదంటూ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులను చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరోవైపు తమ న్యాయమైన హక్కుల కోసం గొంతెత్తుతున్న ఆశా వర్కర్లను ఎందుకు నిర్బంధిస్తున్నారని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఆశా వర్కర్లు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అరెస్టు చేసిన నాయకులపై నిర్బంధ వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్,ప్రవీణ్ కుమార్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

### ఈ నెల 14, 15 తేదీల్లో రెగ్యులర్ కోటా..

### 16న ప్రత్యేక కోటా

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి మూడో దశ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్ తెలిపారు. రెగ్యులర్ కోటా సీట్లకు ఈ నెల 14, 15 తేదీల్లో, ప్రత్యేక కోటా కింద మిగిలిన సీట్లకు 16వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఈ ప్రక్రియ జరగనుంది.సీట్ల వివరాలు, ఫీజులు, కౌన్సెలింగ్‌కు తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు తదితర పూర్తి సమాచారం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.pjtau.edu.iను సందర్శించాలని రిజిస్ట్రార్ సూచించారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచితంగా ఆరోగ్య పానీయాల పంపిణీ

### ఎయిర్‌పోర్ట్ కాలనీలో మూడేళ్లుగా కొనసాగుతున్న అంకగల ప్రవీణ్ కుమార్ సేవలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కల్తీ ఆహార పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా వెలుగు పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అంకగల ప్రవీణ్ కుమార్ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ కాలనీకి చెందిన ఆయన గత మూడేళ్లుగా తన ఆరోగ్యాన్ని సైతం పక్కనపెట్టి, తెల్లవారుజామున 4 గంటలకే నిద్రలేచి వివిధ రకాల ఆరోగ్య పానీయాలను తయారు చేసి స్థానికులకు అందిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ కాలనీ స్కూల్ గ్రౌండ్‌లో ప్రతిరోజూ రాగి జావ, సజ్జ జావ, బూడిద గుమ్మడికాయ రసం, ఆనపకాయ రసం, తులసి టీ, జామ ఆకుల టీ వంటి పానీయాలను తయారు చేసి ప్రజలకు అందిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచడంతోపాటు, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నదే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు. ఈ పానీయాల్లోని పోషకాలు ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడతాయని, అయితే బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు, కిడ్నీలో రాళ్లు వంటి వ్యాధులకు ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. సరైన ఆహారపు అలవాట్లతోపాటు వైద్యుల సలహాలు పాటించడం కూడా అవసరమని పేర్కొంటున్నారు. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు అంకగల ప్రవీణ్ కుమార్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని ఆయన కోరుతున్నారు.

# లింగారెడ్డిపల్లిలో ఘనంగా గార్మి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** లింగారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గార్మి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉత్సవంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఉత్సవంలో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో అల్లాజి, జహంగీర్, అయూబ్, కుప్ప శీను, నిజాం, సైదులు, బిక్కెన్, సిరాజ్, జూపల్లి రాములు యాదవ్, ఎండీ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో అధునాతన వైద్య సేవలు అందిస్తున్న నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు పేరున ఏర్పాటైన ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 46వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం, రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఘనంగా జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 122 మంది రోగులకు ప్రముఖ వైద్యులు డా. రావెళ్ల రంజిత్, వీదీదీూ, వీణ (జనరల్ మెడిసిన్) వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సి విజన్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో 52 మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ, జీర్ణకోశ, ఫిట్స్, పక్షవాతం, నేత్ర సమస్యలు మరియు ఇతర అనారోగ్య సమస్యలకు పరీక్షలు చేసి తగు సూచనలు ఇచ్చారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100/- కే అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ, "ఎన్జీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రజలకు మరిన్ని మెరుగైన, అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుంది" అని తెలిపారు. వైద్య సేవలు అందించిన డా. రావెళ్ల రంజిత్ గారికి, బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా కు, వసుంధర ఒకేషనల్ విద్యాలయం ప్రిన్సిపల్ ఈగ అనిల్ కుమార్ కి మరియు వారి విద్యార్థినులకు, నేత్ర పరీక్షలు చేసిన శరత్ మాక్సి విజన్ వారికి ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.



శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు – కీ.శే. సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ ప్రసాద్, మందడపు శ్రీనివాసరావు, షేక్ జమాల్ పాషా, దండా సూర్యనారాయణ, వాలంటీర్లు షేక్ అబ్దుల్ నబీ, షేక్ అబ్దుల్ రహీం, ఏలూరి కోదండరామారావు, చిట్లా భాస్కరరెడ్డి, కొత్త సోమశేఖర్, సామాల మల్లికార్జునరావు, బొడ్డు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నామమే మంత్రం.. పారాయణమే పుణ్యం..!

**కట్టమైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం**

**బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**లలితా సహస్రనామ పారాయణం నిర్వహించిన మహిళలు**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కోరని శ్యామ్ దంపతులు**









**గండిపేట్ :** క్రైమ్ మిర్రర్ జీహెచ్ఎంసీ బుద్వేల్ సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఆదివారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలిరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కోరని శ్యామ్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు మహిళలు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణం నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని స్మరించారు. పారాయణంతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజల అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ..ప్రతి ఏటా భక్తుల సహకారంతో సంప్రదాయబద్ధంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఫ్యాబ్ సిటీలో మృత్యు పార్కింగ్...!

**వాహనదారులకు యమపాశంలా వెంటాడుతున్న అక్రమ పార్కింగ్ లు..!**

**రోడ్డు పక్కన ఆపిన కంటైనర్ లారీని ఢీకొట్టిన యాక్టివా**

**ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న టెక్నీషియన్ ప్రిన్స్ కుమార్ మృతి**






**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జి ఎచ్ ఎం సి పరిధిలోని రావిర్యాల ఫ్యాబ్ సిటీలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 ఏళ్ల యువకుడు మృతి చెందాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఆదిభట్ల పోలీసులు.

**పోలీసులు తెలిపిన ఘటన వివరాలు:** మృతుడు ప్రిన్స్ కుమార్ (20) తండ్రి మృత్యుంజయ్ ఠాకూర్, స్వస్థలం పిప్రహియా గ్రామం, సివాన్ జిల్లా, బీహార్. ఫ్యాబ్ సిటీలో ఫైర్ ఫిట్టర్ టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు కంపెనీ పనిమీద జన్నాయిగూడ వైపు నుండి ఫ్యాబ్ సిటీ ఎంట్రీ రోడ్డులో టూ07 జీజీ 9390 నంబర్ గల యాక్టివాపై తిరిగి వస్తుండగా, హైదరాబాద్ సోలార్ టెక్నీషియన్ ల్యాబ్ వద్ద రోడ్డు పక్కన ఇష్టానుసారంగా పార్క్ చేసిన వీఎ40 జవీ 0708 నంబర్ గల కంటైనర్ లారీని వెనుక నుండి ఢీకొట్టాడు. తీవ్ర గాయాలపాలైన అతడిని స్థానికులు అతడి ఫోన్ ద్వారా బంధువు గుడ్డు గుప్తాకు సమాచారం ఇచ్చారు. గుడ్డు గుప్తా (36) వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి బంధువు గుడ్డు గుప్తా ఫిర్యాదు మేరకు ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి, కంటైనర్ లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

**నెలలో 1-2 ప్రమాదాలు సర్వసాధారణం**

ఇలాంటి ప్రమాదాలు ఇక్కడ కొత్తేమీ కాదని స్థానికులు, కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీలకు వచ్చే భారీ లారీలు, ట్రక్కులను రోడ్లపైనే నిలిపివేయడం, ఎలాంటి సూచిక బోర్డులు, లైట్లు లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**వలస కార్మికుల ప్రాణాలకు విలువ లేదా?**

మృతుల్లో ఎక్కువ శాతం వేరే రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు కావడంతో యాజమాన్యాలు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రమాదాలకు నిలయంగా మారిన నిర్లక్ష్యపు కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కంపెనీలను మూసివేయాలని రావిర్యాల గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫ్యాబ్ సిటీలో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు.

# తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు...



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మాధవరావు శేరిలింగంపల్లి ప్రజలకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రజలందరూ దుర్గామాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని తెలియజేశారు అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు

# అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**మొదటి రోజు బాలాత్రిపురసుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిగుట్ట లో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అమ్మవారిని శ్రీ బాలాత్రిపురసుందరి అలంకరణలో శ్రీశ్రీశ్రీ



శంకరానంద స్వామీజీ ఆధ్వర్యంలో అద్భుతంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ తెలియజేశారు .

# భాగ్యనగరంలో డ్రైవర్‌లెస్ ట్యాక్సీలు..

**మెట్రో స్టేషన్ నుంచే గమ్యస్థానానికి!**

**హైదరాబాద్‌లో 40.82 కి.మీ. మేర పాడ్ ట్యాక్సీ నెట్‌వర్క్ ప్రతిపాదన**

**ఐటీ కారిడార్, సచివాలయం పరిసరాల్లో ఏర్పాటుకు ప్రణాళిక**

**సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యాసాధ్యాల నివేదికను వివరించిన అధికారులు**

**మెట్రో స్టేషన్ల నుంచి లాస్ట్ మైల్ కనెక్టివిటీ కల్పించడమే లక్ష్యం**

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు, లాస్ట్ మైల్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కొత్త రవాణా వ్యవస్థపై దృష్టి సారించింది. మెట్రో స్టేషన్‌లో దిగగానే నేరుగా గమ్యస్థానానికి చేర్చే పాడ్ ట్యాక్సీ (పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ – పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఐటీ కారిడార్, సచివాలయం పరిసర ప్రాంతాల్లో మొత్తం 40.82 కిలోమీటర్ల మేర ఈ నెట్‌వర్క్‌ను నిర్మించాలని ప్రతిపాదిస్తూ హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక నివేదిక సమర్పించారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో, లీ అసోసియేట్స్ సంస్థ రూపొందించిన సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదికను అధికారులు సీఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నెట్‌వర్క్‌ను ప్రధానంగా నాలుగు కారిడార్లలో ప్రతిపాదించారు. అవి.. కూకట్‌పల్లి-రాయదుర్గం (7.62 కి.మీ.), రాయదుర్గం-నాలెడ్జ్ సిటీ (12.83 కి.మీ.), రాయదుర్గం/హైటెక్ సిటీ-ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ (14.01 కి.మీ.), సచివాలయం-ఎన్టీఆర్ మార్గ్ (6.36 కి.మీ.). ఈ ప్రాజెక్టు పూర్తయితే 2030 నాటికి రోజుకు 5.42 లక్షల మంది, 2050 నాటికి 20.31 లక్షల మంది ప్రయాణిస్తారని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం ముంబైలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో దేశంలోనే తొలి పాడ్ ట్యాక్సీ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉంది. ఈ ప్రతిపాదనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పీఆర్‌టీఎస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో దీన్ని అనుసంధానించాలని సూచించారు.

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

10 సోమవారం 12-10-2026


# నర్సాపూర్ ఆర్టీసీ డిపో నిర్లక్ష్యం..

- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం
- కొత్త బస్సులొచ్చినా తీరని ప్రయాణ కష్టాలు..
- గుంతల రోడ్లపై బస్సుల పరుగులు.. ప్రయాణికుల నడ్డి విరుగుతున్న పట్టించుకోని డ్రైవర్లు
- బస్టాండ్లలో ఆగని బస్సులు.. బస్సుల వెనుక పరుగులు తీస్తున్న ప్రయాణికులు
- మెట్రో ఎక్స్‌ప్రెస్‌తో పెరిగిన చార్జీల భారం.. సామాన్యులకు తప్పని ఇబ్బందులు
- సమయపాలన గాలికి.. ప్రయాణికుల సహనానికి పరీక్ష
- బస్సుల వేగానికి బెంబేలు.. వృద్ధులు, మహిళలు, విద్యార్థులకు అవస్థలు
- ఇటీవల దౌల్తాబాద్‌లో బాలికకు ప్రమాదం.. ప్రయాణికుల భద్రతపై ఆందోళన
- ఆర్డినరీ బస్సులు రద్దుతో.. ప్రయాణికుల జేబులకు చిల్లులు
- గుంతల రోడ్లపై దూసుకెళ్తున్న బస్సులు.. స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రయాణికులకు నరకయాతన సిబ్బంది తీరుపై అసహనం.. ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాలి






హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 11: ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాల్సిన ఆర్టీసీ బస్సులు కొన్నిచోట్ల ప్రయాణికులకు ఇబ్బందులు, ఆందోళన కలిగిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నర్సాపూర్ ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల వేగం, సమయపాలన లోపం, బస్టాండ్లలో బస్సులు ఆపకపోవడం, అధిక చార్జీల భారం వంటి సమస్యలు ప్రయాణికులను తీవ్ర అసహనానికి గురిచేస్తున్నాయి. పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు వచ్చినా ప్రయాణికుల కష్టాలు మాత్రం తీరడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై గుంతలు, స్పీడ్ బ్రేకర్లు ఉన్నప్పటికీ కొన్ని బస్సులు వేగంగా వెళ్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బస్సుల్లో ప్రయాణించే వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పరిస్థితులకు అనుగుణంగా వేగాన్ని నియంత్రించాల్సిన డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్సులు గుంతల మీదుగా దూసుకెళ్లడంతో ప్రయాణికులు కుదుపులకు గురవుతున్నారని, ప్రయాణం సౌకర్యంగా సాగడం లేదని వాపోతున్నారు. కొన్ని బస్టాండ్లలో డ్రైవర్లు బస్సులు ఆపకుండా వెళ్లిపోతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్సు కోసం ఎదురుచూస్తున్న మహిళలు, వృద్ధులు, విద్యార్థులు బస్సుల వెనుక పరుగెత్తాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో ఒకేసారి మూడు బస్సులు రావడం, మరికొన్ని సమయాల్లో బస్సుల కోసం ఎక్కువసేపు వేచి చూడాల్సి రావడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ పరిస్థితులకు సమయపాలన లోపమే కారణమా? లేక బస్సుల నిర్వహణలో సమన్వయం కొరవడిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నర్సాపూర్ డిపో పరిధిలో మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్డినరీ బస్సుల సంఖ్య తగ్గించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో గతంలో తక్కువ చార్జీతో ప్రయాణించిన ప్రయాణికులపై అదనపు భారం పడుతోందని పలువురు పేర్కొంటున్నారు. దౌల్తాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు ప్రయాణానికి రూ.35 నుంచి రూ.50 వరకు చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. ఆర్డినరీ బస్సులను సామాన్యులకు అందుబాటులో ఉండే రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు.

ఇటీవల దౌల్తాబాద్ బస్టాండులో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ బాలిక వేలును కోల్పోయిన ఘటన ప్రయాణికుల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. బస్టాండ్లలో బస్సుల రాకపోకల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది. ప్రయాణికులు బస్సులు ఎక్కే, దిగే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండటంతో పాటు బస్టాండ్లలో వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బస్సుల రాకపోకలు, చార్జీలు, బస్టాండ్లలో ఆపడం వంటి అంశాలపై ప్రశ్నించినప్పుడు కొందరు సిబ్బంది ప్రయాణికులతో అసహనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఆర్టీసీ సిబ్బందిపై ఉందని ప్రజలు గుర్తుచేస్తున్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా బస్సుల వేగాన్ని నియంత్రించడం, అన్ని ప్రధాన బస్టాండ్లలో బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవడం, సమయపాలనను మెరుగుపరచడం, ఆర్డినరీ బస్సుల లభ్యతను పరిశీలించడం వంటి అంశాలపై నర్సాపూర్ డిపో యాజమాన్యం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త బస్సులు రావడం ఒక్కటే అభివృద్ధికి కొలమానం కాదు.. వాటి ద్వారా ప్రయాణికులకు భద్రత, సౌకర్యం, సమయపాలనతో కూడిన సేవలు అందినప్పుడే ఆర్టీసీపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల సమస్యలకు పరిష్కారం చూపుతారా? లేక ప్రయాణ కష్టాలు ఇలాగే కొనసాగుతాయా? అనేది వేచి చూడాలి మరి.

# చెప్పుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం

**రూ.50 లక్షల సరుకు బుగ్గిపాలు**

**దట్టమైన పొగలో చిక్కుకున్న ఐదుగురు.. సురక్షితంగా కాపాడిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది**

**ఘటనాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్**





మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, అక్టోబరు 11: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం వాడలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. చెప్పుల దుకాణం రెండో అంతస్తులోని గోదాంలో ఉదయం 11.30 గంటల సమయంలో మంటలు చెలరేగడంతో సుమారు రూ.50 లక్షల విలువైన రబ్బరు, ప్లాస్టిక్ చెప్పులు దగ్ధమయ్యాయి. దట్టమైన పొగ భవనం అంతటా వ్యాపించడంతో మూడో అంతస్తులో నివాసముంటున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిక్కుకుపోయారు. సకాలంలో స్పందించిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. గోదాంలో మంటలు వ్యాపించడంతో భవనంలోని పై అంతస్తులో ఉన్న మొహమ్మద్ ఆయాషా (41), ఆమె కుమార్తెలు హసీనా (15), ఆఫ్నా (13), రిల్లా (8), అబూ మొహమ్మద్ (65) బయటకు రాలేక తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఐదుగురినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. మధ్యాహ్నం 3.30 గంటల వరకు భవనం నుంచి పొగలు వెలువడుతూనే ఉన్నాయి. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిమాపక, పోలీసు అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావడానికి మిర్యాలగూడ మున్సిపాలిటీ నుంచి ప్రత్యేక ట్యాంకర్లను తెప్పించి చర్యలను ముమ్మరం చేశారు. గోదాంలో జరిగిన ఆస్తినష్టంపై వివరాలు సేకరించి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. సకాలంలో స్పందించి ఐదుగురి ప్రాణాలను కాపాడిన మిర్యాలగూడ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణం, ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వారి సిబ్బందిని పలువురు అభినందించారు. పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు.

# కాటేదాన్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రత్యేక పూజలు





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా, సిరంగి బుచ్చయ్య, అర్థం లక్ష్మయ్య గుప్తా, వీరబొమ్మ సురేష్ గుప్తా, కొండా కృష్ణయ్య గుప్తా, అర్థం శ్రీనివాసులు గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా, రంగప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, సరాబు అనంతం గుప్తా, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, బాస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, సోమ అశోక్, పోలిశెట్టి ఉపేందర్, గుడిపల్లి శేఖర్, పానుగంటి శేఖర్ గుప్తా, నేలంటి నర్సింహ గుప్తా, సోమ సందీప్ గుప్తా, వనమాల సురేష్, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, కొబాజి అనిల్ గుప్తా, ఓరుగంటి సత్యనారాయణ గుప్తా, కుంచం పాండు, జూలూరి సంపత్ కుమార్ గుప్తా, గుడిపల్లి రవీందర్ గుప్తా, యల్ల బాలరాజు గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా, రాచూరి రాము గుప్తా తదితరులు పాల్గొన్నారు. గణేష్ నగర్, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన స్థానికులు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

-----



# మన తెలంగాణ సంస్కృతి తరతరాలకు ఆదర్శంగా నిలవాలి

**మునుగోడులో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు**

**బతుకమ్మలతో బారి ర్యాలీతో వచ్చిన మునుగోడు సర్పంచ్ రమాదేవి**

**మునుగోడు నియోజకవర్గ నలుదిక్కుల నుండి వచ్చి ఆడి పాడిన ఆడపడుచులు**

**మునుగోడు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ**



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక ,ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగ...పూలను పూజించే మన సంస్కృతికి నిలువుటద్దం... మన తెలంగాణ పండుగ బతుకమ్మ.గుమ్మడి పూలు, తంగేడు పూలు, గునుగు పూలు, బంతి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల మధ్య, మహిళల ఆటపాటలతో, జానపద గీతాల నడుమ మునుగోడు గడ్డపై బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.మునుగోడులోని క్యాంపు కార్యాలయం నుండి నియోజకవర్గ మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల ప్రాంగణానికి బతుకమ్మలతో చేరుకుని వేదమంత్రాలతో పూజలు చేసి 15 అడుగుల బతుకమ్మకు హారతిచ్చి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారితో కలిసి బతుకమ్మ వేడుకలను ,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ ప్రారంభించారు.బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ఇది మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని,మహిళల ఐక్యతకు, కుటుంబాల సంతోషానికి, తెలంగాణ అస్తిత్వానికి ప్రతిరూపమైన ఈవేడుకలను అంగరంవైభవంగా నిర్వహించారు.నాటి పల్లె పాటల నుండి నేటి డీజే పాటల వరకు ప్రతి బతుకమ్మ పాటకు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ బతుకమ్మ పండుగ మన మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి ఆడపడుచు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,. రైతులు సుభిక్షంగా ఉండాలని,. మన గ్రామాలు అభివృద్ధి చెందాలని,. మన తెలంగాణ సంస్కృతి తరతరాలకు ఆదర్శంగా నిలవాలని కోమటిరెడ్డి లక్ష్మి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలలు,వివిధ గ్రామాల సర్పంచులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరయ్యారు..

# నవంబర్ 26న రాజేంద్రనగర్‌లో పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవ సభ

**పూలే--అంబేడ్కర్ భావజాల ప్రచారానికి సన్నాహక సమావేశం**




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ ఏడాది నవంబర్ 26న రాజేంద్రనగర్‌లో ప్రత్యేక సభ నిర్వహించాలని సన్నాహక సమావేశంలో ప్రాథమికంగా నిర్ణయించారు. పూలే--అంబేడ్కర్ ఆలోచనా సమితి , తెలంగాణ డిగ్రీ కళాశాల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. ఉత్సవాల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, పూలే--అంబేడ్కర్ భావజాల ప్రచారంపై చర్చించేందుకు రాజేంద్రనగర్‌లోని అంబేడ్కర్ నగర్ అంబేడ్కర్ సంఘం భవనంలో స్థానిక నాయకులు, మేధావులు, సామాజిక కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పూలే--అంబేడ్కర్ ఆలోచనా సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.ఏ. మాలిక్, మదనం గంగాధర్ పాల్గొని ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. నవంబర్ 26న నిర్వహించనున్న సభకు పూలే--అంబేడ్కర్ భావజాలంపై కృషి చేస్తున్న ప్రముఖ మేధావులు, సామాజిక ఉద్యమకారులు, విద్యావేత్తలను వక్తలుగా ఆహ్వానించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అంబేడ్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంబల రాజు, గుడిసె యాదయ్య, సురేష్, శ్యామ్ రాజ్, జగన్మోహన్, పవన్ కుమార్, గొడుగు సంజీవ్, పెంటయ్య, రవీందర్, రమేష్, బాబూరావు, షేక్ అక్బర్, నాగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.